# కల్యాణలక్ష్మితో ఆర్థిక భరోసా



**ప్రజాపక్షం / గంగాధర:**కళ్యాణ లక్ష్మితో పేద, మధ్యతరగతి కుటుంబాల్లో అమ్మాయిల వివాహానికి భరోసా కల్పిస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 36 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి కింద ఆర్థిక సహాయం మంజూరుగా కాగా గంగాధర మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లబ్దిదారులకు బుధవారం చెక్కులు పంపిణీ చేశారు. కళ్యాణ లక్ష్మి అందజేసిన ఎమ్మెల్యేకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, ఎమ్మార్వో అనుపమ రావు, ఎంపిడివో పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, రామిడి రాజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట సంధ్య, పడ్నాల రాజన్న, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, కర్ర విద్యాసాగర్ రెడ్డి, సత్తు కనుకయ్య, పడతపల్లి కిషన్, గునుకొండ బాబు, చందు, కరుణాకర్, మధు, సతీష్, మ్యాక వినోద్, రామంచ రాజు పాల్గొన్నారు.


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 09 జనవరి , 2025 | పేజీలు :06


## జన్నెపల్లి పెద్దవాగులో

# ఇసుక బకాసురులు

- యథేచ్ఛగా అక్రమ మైనింగ్
- చీకటి పడగానే పెద్ద ఎ త్తున జెసిబిల సాయంతో ఇసుక తవ్వకాలు
- అనుమతులు లేకుండానే ట్రాక్టర్లు టిప్పర్ల సహాయంతో ఇసుక తరలింపు
- తూతూ మంత్రంగా అధికారుల తనిఖీలు
- తోడేళ్లై తోడేస్తున్నా చర్యలు శూన్యం







**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**జన్నెపల్లి పెద్దవాగులో ఇసుక భకాసురులు దోచిన కాడికి త్రవ్వేసి సొమ్ము చేసుకుంటున్నారు. చీకటి పడగానే పెద్ద ఎత్తున జెసిబిల సాయంతో ఇసుక తవ్వకాలు చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా యథేచ్ఛగా ఇసుక తరలిస్తున్న అధికారులు మాత్రం తూతూ మంత్రంగా తనిఖీలు చేస్తున్నారు. తప్ప వారిపై చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వ్యాపారులు తోడేళ్లై తోడేస్తున్నా చర్యలు శూన్యమని, చీకటి పడగానే ఇసుక అక్రమ తవ్వకాలు జెసిబి సాయంతో డంపుగా పోస్తున్నారని, ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళితే పెద్దగా పట్టించకోవడం లేదని, వ్యాపారులకు స్థానిక అధికారుల సహకారంతోనే ఇదంతా జరుగుతుందని చర్చ జరుగుతుంది. నవీపేట్ మండల పరిధిలోని జన్నెపల్లి శివారు పెద్దవాగు నుంచి నిత్యం రాత్రిళ్లు ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. గ్రామానికి చెందిన పలువురు వ్యాపారులు జెసిబిల సాయంతో వాగులో ఇసుక డంపులు పోసి ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్నారు. కొందరు మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారుల అవినీతితో రాష్ట్ర ప్రభుత్వానికి రావల్సిన ఆదాయానికి భారీగా గండి పడుతోంది.

**అధికారులే అండగా .. ?**

ఇసుక అక్రమ రవాణా విషయంలో స్థానిక బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి కఠినంగా వ్యవహరించిన గానీ మండలంలో అక్రమ ఇసుక తరలింపు గానీ మైనింగ్ గానీ ఆగడం లేదు. ఇసుక వ్యాపారస్తులు అధికార పార్టీలో చేరి అధికార పార్టీ నాయకుడిగా చలామణి అవుతున్నారని, మండల యంత్రాంగాన్ని మచ్చిగ చేసుకుని వ్యాపారులు రంగంలోకి దిగారని, పోలీసుశాఖలో అధికారి, రెవెన్యూ శాఖలో మరో అధికారి మచ్చిక చేసుకుని వారి అండదండలతో జోరుగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. గ్రామస్తులు ఫిర్యాదు ఇచ్చారంటే అంతే వారిపై దౌర్జన్యంగా దాడులకు దిగుతుంటారు. నవీపేట్ మండలంలోని జరుగుతున్న అక్రమ మైనింగ్ ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, మైనింగ్ అధికారుల దృష్టి సారించాల్సిన అవసరముందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**అక్రమంగా ఇసుక మొరం తరలిస్తే చర్యలు తీసుకుంటాం:నవీపేట్ ఎస్ఐ వినయ్**

నవీపేట్ మండలంలో ఇసుక మొరం తరలిస్తున్నట్లు ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన చర్యలు తీసుకుంటాం. ఒకసారి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని ఫిర్యాదు రాగా పట్టుకుని కేసు నమోదు చేశాం. మండలంలోఏ గ్రామంలో అయిన అక్రమంగా ఇసుక, మొరం తరలిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. వాహనాలు సీజ్ చేస్తాం.

## పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ కోసం

# దరఖాస్తు నమోదు చేయాలి

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:**జిల్లాలో విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు త్వరితగతిన దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పోస్టు మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తులు, హాస్టల్స్ మరమ్మత్తు పనుల పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని జూనియర్, కళాశాల డిగ్రీ కళాశాల, ఇంజనీరింగ్ ఫార్మసీ, మొదలగు వివిధ కళాశాలలో చదివే విద్యార్థులకు సంబంధించిన పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలను త్వరితగతిన తప్పని సరిగా దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత సంవత్సరం కంటే 20% అదనంగా స్కాలర్షిప్ కోసం దరఖాస్తులు నమోదు కావాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని వివిధ రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్ లో చేపట్టిన మరమ్మత్తు పనులను ఇఇపంచాయతీ రాజ్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా బిసి అభివృద్ధి అధికారిజె.రంగా రెడ్డి, సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

**సర్జరీ విజయవంతం చేసిన వైద్య బృందానికి అభినందనలు:**

**పెద్దపల్లి ప్రతినిధి:**క్లిష్టమైన సర్జరీని విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన 45 సంవత్సరాల మహిళ గత 3 సంవత్సరాలుగా గర్భ సంచిలో పెద్ద గడ్డలతో బాధ పడిందని, ప్రభుత్వ ఆసుపత్రికు స్థానిక ఎమ్మెల్యే సిఫార్సు చేయగా జిల్లా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ పర్యవేక్షణ లో వైద్య బృందం విజయవంతంగా ఆపరేషన్ చేసి దాదాపు కేజిన్నర యూటిరైన్ ఫాబ్రియార్డ్స్ ద్వారా 2 గడ్డలు, గర్భ సంచిని తొలగించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళకు విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించిన వైద్యులు డాక్టర్ అనసూయ, డాక్టర్ శౌర్య, డాక్టర్ శ్రీధర్‌లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.జిల్లా ఆసుపత్రిలో గర్భసంచి సమస్యలకు సంబంధించిన శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని, అవసరమైన ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## ఉత్తమ ఫలితాలు సాధించేలా

# విద్యార్థులను సన్నద్ధం చేయాలి

**కలెక్టర్ అభిలాష అభినవ్**



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధం,కార్యాచరణపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు.జిల్లాలో ఈ సంవత్సరం ప్రభుత్వ విద్యాసంస్థల్లో 9127 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయనున్నారని,అందులో 4687 మంది బాలికలు,4442 మంది బాలురని తెలిపారు.ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సంబంధిత విద్యా సంస్థలు,ఉపాధ్యాయు లు, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.విద్యాసంస్థల్లో ఇప్పటికే సిలబస్ పూర్తయినందున రీవిజన్ క్లాసులు నిర్వహించి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని సూచించారు.ప్రతి పాఠశాలలో సబ్జెక్టు టీచర్లు ఉండే విధంగా చర్యలు తీసుకో వాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులను నైతికంగా ప్రోత్సహించడంతో పాటు తగిన గైడెన్స్ ఇవ్వాలన్నారు.విద్యార్థుల ప్రగతిని గమనించేందుకు తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలన్నారు.విద్యార్థుల హాజరు,అభ్యాసం,ప్రగతి పై నిరంతర పరిశీలన చేయాలని,ఉత్తమ ఫలితాలను సాధించేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ,సమష్టిగా కృషి చేయాలనీ కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు,సంక్షేమ శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్,అంబాజీ,శ్రీనివాస్,మోహన్‌సింగ్,ఎంఇఒలు, అధికారులు, పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**ప్రజాపక్షం / గంగాధర :** గంగాధర మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను బుధవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక శక్తిగా ఎదగడానికి సియం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహాలక్ష్మి, జ్యోతి పథకాలతో ప్రభుత్వం మహిళలకు ఆర్థిక చేయూత అందిస్తుందని అన్నారు. చొప్పదండి నియోజకవర్గంలోని మహిళా సంఘాల అభివృద్ధికి సహకారాన్ని అందజేస్తామన్నారు. గంగాధర మండల కేంద్రంలో మహిళా శక్తి క్యాంటీన్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, ఎమ్మార్వో అనుపమ రావు, ఎంపిడివో రామ్, ఎపిఎం పవన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## 4రోజుల్లో నారాయణపూర్‌కు ఎల్లంపల్లి జలాలు

**ప్రజాపక్షం / గంగాధర :** నారాయణపూర్ జలాశయాన్ని త్వరగా నింపి పంటలకు సాగునీరు అందించాలని బుధవారం గంగాధర మండల కేంద్రంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను రైతులు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి నారాయణపూర్ రిజర్వాయర్‌కు ఎల్లంపల్లి జలాలను విడుదల చేయాలని కోరారు. నాలుగు రోజుల్లో ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి నారాయణపూర్ రిజర్వాయర్‌ను నింపుతామని రైతులకు హామీ ఇచ్చారు. తాము కోరగానే స్పందించి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## సేవాస్ఫూర్తి

**ప్రజాపక్షం/గోదావరిఖని :** ఒక పేద మహిళతో కలిసి రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గృహప్రవేశంలో బుధవారం పాల్గొని, ఇంటి అవరణలో మొక్కలు నాటారు. రామగుండం నగరపాలక 2వ డివిజన్ ఇందిరమ్మ కాలనీలోని లక్ష్మమ్మ అనే మహళ ఇల్లు ఇటీవల అగ్ని ప్రమాదంలో కాలిపోయింది. సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపల్లి మల్లేష్ లక్ష్మమ్మకు దాతల సాయంతో కొత్తగా ఇంటిని నిర్మించి ఇచ్చారు. ఈ సందర్భంగా సామాజిక సేవ చేస్తున్న సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపల్లి మల్లేష్‌ను, ఆయన బృందాన్ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. కాలనీవాసులు, నాయకులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**ప్రజాపక్షం/కెరమెరి :** సైబర్ నేరాల అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండల కేంద్రంలోని జడ్‌పిహెచ్‌ఎస్ హైస్కూల్‌లో స్థానిక ఎస్‌ఐ గుంపుల విజయ్ కుమార్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నకిలీ ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు, ఈసిమ్ కార్డు మోసాలు, మోసపూర్తి లింగులు, ఓటిపిలు వంటి నేరాల నివారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు తెలియజేశారు. మోసపూర్తి కాల్స్, మెసేజ్‌లు వచ్చినప్పుడు విద్యార్థులు తమ తల్లిదండ్రులకు తెలియజేయాలని, 1930 సైబర్ టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలని తెలిపారు. మోసాల పట్ల విద్యార్థులు తమ తల్లిదండ్రులకు తెలియజేయాలనివివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్ అడుగుజాడల్లోనే కాంగ్రెస్..!



**ప్రజాపక్షం / కరీంనగర్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రాన్ని 10ఏళ్లు ఏలిన బిఆర్‌ఎస్ అడుగుజాడల్లోనే కాంగ్రెస్ నడుస్తుందని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం కరీంనగర్‌లో ఆయన మాట్లాడుతూ దాడులు దౌర్జాన్యాలతో రాష్ట్రాన్ని ఏలిన బిఆర్‌ఎస్‌ను ప్రజలు బొందపెట్టారని, దౌర్జాన్యాలు దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్‌కు కూడా అదే గతి పడుతుందని అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు రాళ్లు కోడిగ్రుడ్లతో దాడి చేయడాన్ని బిజెపి కరీంనగర్ అసెంబ్లీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్, సియం రేవంత్ రెడ్డి జరిగిన దాడులపై సమాధానం ఇవ్వాలని, లేకపోతే వారి ప్రోద్భలంతోనే ఈదాడులు జరిగాయని భావించాల్సి ఉంటుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సరికాదన్నారు.

## మందుబాబులకు అడ్డాగా జూనియర్ కళాశాల



**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల రాత్రి అయిందంటే చాలు సరస్వతి నిలయమైన జూనియర్ కాలేజి మందుబాబులకు అడ్డాగా మారిపోయింది. గుడిని బడిని ఎంతో పవిత్రంగా చూసే మనం బందుబాబుల వికృత చేష్టలతో జనాలు విసుగెత్తిపోతున్నారు. అంతేకాకుండా జూనియర్ కాలేజి పక్కనే కస్తుర్భా బాలికల పాఠశాల ఉండడంతో మందుబాబుల వికృత చేష్టలతో ప్రమాదం పొంచి ఉండే అవకాశం ఎంతైనా ఉంది. కాలేజి గ్రౌండ్‌కు ప్రహరీ గోడ లేకపోవడంతో మందుబాబులకు కాలేజి గ్రౌండ్ మద్యం సేవించడానికి మరింత సులువుగామారింది.బుధవారం కాలేజి గ్రౌండ్‌కు గ్రామానికి చెందిన కొంతమంది వాకింగ్‌కు వెళ్లగా బీరు బాటిళ్లు దర్శనం ఇవ్వడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కాలేజి గ్రౌండ్‌కు ప్రహరీ నిర్మాణంపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తా



**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీఆర్టీయూ నూతన సంవత్సరం 2025 క్యాలెండర్, డైరీలను రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ బుధవారం ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి రాగానే బదిలీలు, పదొన్నతులు చేపట్టిందన్నారు. 2024 డీఎస్సీ ద్వారా నూతన ఉపాధ్యాయుల నియామకం చేపట్టిందన్నారు. వో 317పై కెబినెట్ సబ్ కమిటీ వేసిందని బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కృష్ణమూర్తి, రామగుండం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రేమ్‌కుమార్, రఘుబాబు, అంతర్గాం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కందుల సతీష్ కుమార్, జనార్ధన్‌రావు, రాష్ట్ర నాయకులు వెంకట లక్ష్మి, రామలక్ష్మి, అంజన్‌కుమార్, రామన్న, దాసరి రఘు, శంకరయ్య, సూర్యనారాయణ, రమేష్, దీటి శ్రీనివాస్, రాచెర్ల శ్రీనివాస్, రమేష్, సత్యనారాయణ, తిరుపతి, నాగరాజు, కిష్టయ్య, సృజన పాల్గొన్నారు.

## సింగరేణి అభివృద్ధికి ప్రతిబింబం క్యాలెండర్



**ప్రజాపక్షం/గోదావరిఖని :** సింగరేణి ఆర్జీ1 జీఎం కార్యాలయంలో సింగరేణి నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ను జీఎం డి.లలిత్‌కుమార్ బుధవారం ఆవిష్కరించారు. క్యాలెండర్లను ఆర్జీ1 ఏరియాలోని అన్ని గనులు, ఓసీపీ 5, పలు విభాగాల కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులకు అందించనున్నట్లు జీఎం తెలిపారు. సింగరేణి సంస్థ సాధించిన అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం, ఉద్యోగుల సంక్షే మం, సింగరేణిలో ఉన్న అత్యాధునీక యంత్రాల ఫోటోలతో రూపొందించిన ఈ క్యాలెండర్ అందరిని ఆకట్టుకుంటుందని, సంస్థ సాధిస్తున్న అభివృద్ధి ప్రతి ఒక్కరికి తెలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం గోపాల్‌సింగ్, ఎఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోషం, ఏరియా ఇంజినీరు దాసరి వెంకటేశ్వర్‌రావు, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, ఎన్విరాన్‌మెంటు డీజీఎం అంజనేయప్రసాద్, ఎస్టేట్ డీజీఎం ఎం.కుమారస్వామి, సివిల్ ఎస్‌ఐ వరప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారులు శ్రావణ్‌కుమార్, హనుమంతరావు, క్రాంతి కుమార్, ఎఐటీయూసీ ప్రతినిధి రాజు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/దండేపల్లి :** మంచిర్యాల జిల్లా దండేపల్లి మండల కేంద్రానికి మృతుడి కుటుంబానికి బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు. గత సంవత్సరం డిసెంబర్ 31న మండల కేంద్రానికి చెందిన యువకులు మంద రాజు, జిల్లపల్లి పవన్‌కళ్యాణ్‌లు రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. ఒక్కో కుటుంబానికి రూ. 10 వేల చొప్పున రెండు కుటుంబాలకు రూ. 20 వేల ఆర్థిక సహాయాన్ని మంచిర్యాల శాసనసభ్యుడు ప్రేమ్‌సాగర్ రావు ఇవ్వగా ఇట్టి నగదును మండల కాంగ్రెస్ నాయకులు వారికి అందజేశారు. ఆర్‌జిపిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, మాజీ ఎంపిటిసి ముత్యాల శ్రీనివాస్, మార్కెట్ కమిటి డైరెక్టర్ కటుకురిరాజన్న, బండ రాకేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిరికొండ నవీన్, కుమ్మరి సతెన్న, కసనగొట్టు శేఖర్, బొమ్మెన గోపి, గంగాధర్, తోట్ల ఉదయ్, అజీజ్, జిల్లపెల్లి వెంకటేష్, గుర్రం బాపు, దుంపల మురళి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు కొత్త మండలాలు ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/హుజురాబాద్:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో కొత్తగా నాలుగు మండలాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. నియోజకవరగలోని ఉప్పల్, శనిగరం, వావిలాల పల్లి, చల్లూరులను వెంటనే నాలుగు మండలాలుగా ప్రకటించాలని హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో మాట్లాడారు.ఈ నాలుగు గ్రామాలను మండలాలుగా ప్రకటించేందుకు కావాల్సిన అర్హతలు ఉన్నాయని అన్నారు. మండలం ఏర్పాటుతో నియోజకవర్గ అభివృద్ధి కూడా జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకుని వెంటనే ఈ నాలుగు గ్రామాలను మండలాలుగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఉద్యోగ విరమణ వెంటనే పిఎఫ్ బకాయి ఇవ్వాలి

**ప్రజాపక్షం/గోదావరిఖని :** సింగరేణి రామగుండం ఏరియా1 సమావేశ మందిరంలో సీఎంపీఎఫ్ సమన్వయ కమిటీ సమావేశం, పి.ఎఫ్., పింఛన్ అదాలత్ సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్జీ1 జీఎం డి.లలిత్‌కుమార్ అధ్యక్షత వహించగా సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ హరి పచౌరి హాజరయ్యారు. ఎన్‌సీడబ్ల్యుఎ ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ సంబంధిత సమస్యల పరిష్కార మార్గం, పింఛన్ చెల్లింపు, సెటిల్‌మెంటు, సవరణ వాటితోపాటు కొత్తగా చేరిన ఉద్యోగులకు కొత్త సీఎంపీఎఫ్ కేటాయింపు, ప్రావిడెంటు ఫండ్, ఉద్యోగుల పింఛన్ తదితర విషయాలపై చర్చించారు. ఉద్యోగ విరమణ అనంతరం సీఎంపీఎఫ్ నిధి అందే విషయంలో జాప్యం కాకుండా, ప్రతి ఏటా ఉద్యోగికి జమ చిట్టీలు అందేలా చూడాలని, పెండింగ్ కేసులను పరిష్కరించాలని జీఎం కోరారు. ఎస్వోటూ జీఎం గోపాల్‌సింగ్, ఎఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోషం, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, సీఎంఓఎఐ క్రాంతికుమార్, డీజీఎం/ఫైనాన్స్ ధనలక్ష్మి బాయి, సీనియర్ పర్సనల్‌అధికారులుశ్రావణ్‌కుమార్,హనుమంతరావుపాల్గొన్నారు.

## ఎరువుల కర్మాగారంలో స్థానికులకు ఉపాధి కల్పించాలి

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం ఎరువుల కర్మాగారం(ఆర్‌ఎఫ్‌సీఎల్) ప్రభావిత గ్రామాల ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ స్థానికులకు ఉపాధి, లారీలకు లోడింగ్ అవకాశం ఇవ్వాలని సీఈవో అలోక్ సింగల్‌కు బుధవారం రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ వినతిపత్రం ఇచ్చారు. ఎల్కలపల్లి, లక్ష్మీపురం, వీర్లపల్లి గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్లు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, విద్యార్థులకు ఉపకార వేతనాలతోపాటు బడుల్లో సౌకర్యాలు, యువతకు వృత్తి శిక్షణ, పర్యావరణ పరిరక్షణ, ప్లాంటేషన్, వ్యర్థ పదార్థాల నిర్వహణ, సీఎస్సార్ నిధులను ఇవ్వాలన్నారు. నగర మేయర్ బంగి అనిల్‌కుమార్, కర్మాగార అధికారులు సోమనాథ్, అజయ్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ఎన్టీపీసీ ఎస్సై ఉదయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దీటి బాలరాజు, నాయకులు ఆసీఫ్‌పాషా పాల్గొన్నారు.

## సమాజంలో మీడియా పాత్ర కీలకం



**ప్రజాపక్షం/బెల్లంపల్లి :** సమాజ మార్పుకు మీడియా పాత్ర కీలకమని బిజెపి నాయకులు కొలిపాక కిరణ్ అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో ప్రజాపక్షం దినపత్రిక నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి సమాచారం చేరవేయడంలో మీడియా పాత్ర కీలకంగా ఉంటుందని, నిజాలను నిర్భయంగా రాయలన్నారు. ప్రజా సమస్యలను వెలికితీయడంలో ప్రజాపక్షం దినపత్రిక కీలకపాత్ర పోషించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపక్షం బెల్లంపల్లి రిపోర్టర్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్న పోలీసులు

**ప్రజాపక్షం/రామగిరి :** మంథని నియోజకవర్గంలో పోలీసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లా వ్యవహారిస్తున్నారని బీఆరెస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవీందర్ ఆరోపించారు. బుధవారం సెంటినరీకాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథనిలో ప్రజామ్యం ఖూనీ అవుతోందని విమర్శించారు. అనుమతి అడిగితె ఇవ్వరని సమావేశం అయితే అక్రమంగా కేసులతో వేదిస్తారని పేర్కొన్నారు. సెంటినరీకాలనీలో ఈ నెల 9న జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత అతిథిగా సమావేశానికి చట్టభద్దంగా అనుమతి కోరితే మంత్రి ఆదేశాల మేరకు పోలీసులు అనుమతి నిరకరించారని తెలిపారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మేదరబోయిన కుమార్ యాదవ్, కాపరబోయినభాస్కర్,దామెరశ్రీనివాస్ ఉన్నారు

# విశ్రాంత ఉద్యోగులు సమాజ సేవకు ముందుకు రావడం హర్షణీయం

### ఆర్‌జి -3 జిఎం నరేంద్ర సుధాకర్



**ప్రజాపక్షం/రామగిరి:**సింగరేణి విశ్రాంత ఉద్యోగులు సమాజ సేవకు ముందుకు రావడం హర్షనీయమని సింగరేణి సంస్థ ఆర్‌జి3 జిఎం సుధాకర్ రావు కొనియాడారు.సెంటినరీ కాలనీలోని పన్నూరు సాయిరాం గార్డెన్ లో బుధవారం విశ్రాంత సింగరేణియుల సంక్షేమ సంఘం సమావేశం జరిగింది .ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆర్‌జి3 జిఎం నరేంద్ర సుధాకర రావు హాజరయ్యారు ,విశ్రాంత ఉద్యోగులు ఒక కమిటీగా ఏర్పడి సమాజ సేవకు ఉపయోగపడేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా జిఎం సుధాకర్ రావును,సంఘం గౌరవ అధ్యక్షులు సురభి వెంకటేష్ ప్రసాదరావును ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గౌతమ్ శంకరయ్య ,రాజ సమ్మయ్య వేగోళపు మల్లయ్య, చల్కల జవహర్ ,తోట మొండయ్య నూనె రాజేశం, పట్నం సత్య నారాయణ, సమ్మన్న,ఐలయ్యపాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు

**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని కాసర్లగడ్డలో వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా ఉండేందుకు విద్యుత్ శాఖ అధికారులు బుధవారం చర్యలు తీసుకున్నారు. గత కొంత కాలంగా లోవోల్టేజీ సమస్యలతో విద్యుత్ వినియోగదారులు పడుతున్న ఇబ్బందుల నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో ఆ సమస్య రాకుండా ఉండేందుకు నూతన ట్రాన్స్ఫార్మర్ కోసం విద్యుత్ లైన్ ఏర్పాటు చేయగా, మార్గం మధ్యలో గ్రామానికి సంబంధించిన హైమాస్ట్ లైట్, చెట్ల కొమ్మలు అడ్డుగా ఉండటంతో కొన్ని నెలలుగా సమస్య అలాగే ఉండిపోయింది. దీంతో నూతనంగా ఎఇగా బాధ్యతలు స్వీకరించిన సంతోష్ రెడ్డి తన సిబ్బందితో విద్యుత్ వినియోగదారులసమస్యనుపరిష్కరించేందుకు ఎంపిడిఒ సురేష్ తో మాట్లాడి హై మాస్ట్ లైట్ తొ లగించి, అదేవిధంగా చెట్ల కొమ్మలను తొలగి ంచి, విద్యుత్ సమస్యను పరిష్కరించారు. సమస్యను పరిష్కరిం చినందుకు ఎంపిడిఒకు, వి ద్యుత్ శాఖ అధికారులకు ప్రజలు కృతజ్ఞతలు తె లిపారు.

# ప్రజాభిప్రాయం మేరకే ప్రత్యేక జిపి చేయాలని తీర్మానం

### బతికేపల్లి మాజీ ప్రజాప్రతినిధులు వెల్లడి



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** పెగడపల్లి మండలం బతికేపల్లి గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన కొండయ్య పల్లి,పుల్లయ్యపల్లి అనుబంధ గ్రామాలు కొండయ్యపల్లి గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలంటూ 201617 లో అప్పటి గ్రామ పంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసి అప్పటి మంత్రి,ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ కు అందజేయడం జరిగిందని బతికేపల్లి మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలు తెలిపారు. బుధవారం బతికేపల్లిలోవారు విలేకరులతో మాట్లాడుతూ కొప్పుల ఈశ్వర్ సూచనలతో కొండయ్య పల్లి లో గ్రామసభ నిర్వహించడం ప్రజాభిప్రాయ సేకరణ సేకరించడం జరిగిందన్నారు. అప్పటి ప్రజాభిప్రాయ సూచనతోనే గ్రామపంచాయతీగా కావాలంటూ పుల్లయ్య పల్లె, కొండయ్య పల్లె గ్రామస్తులు కోరడం జరిగిందని వారు వివరించారు . అందులో మాజీ జెడపిటిసి లక్ష్మి నారాయణ రెడ్డి వర్గానికి చెందిన వారు, వారి కుటుంబ సభ్యులు మాత్రమే అక్కడి గ్రామస్తులను పోగుచేసుకొని పక్కదారిని పట్టిస్తూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.అప్పటి తీర్మానం ప్రకారం అక్టోబర్ 2023లో గ్రామసభ, గ్రామ పంచాయతీ పాలకవర్గ తీర్మానం చేసి ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మ ణ్ కుమార్ కు,జిల్లా కలెక్టర్ కు తీర్మానం కాపీ అందజేయడం జరిగిందని వివరించారు. జీవన్ రెడ్డిని విమర్శించడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని చెబుతూ ఒక కుటుంబ క్షేమం కోసమే పుల్ల య్యపల్లి, కొండపల్లి గ్రామస్తులను క్యాస లక్ష్మి నారాయణ రెడ్డి కుటుంబ వర్గీయులు పోగు చేసుకుని ఉద్దేశపూర్వకంగానే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని విమర్శించడం సరికాదన్నారు.ఇది ఆ రెండు గ్రామాల ప్రజల ఆకాంక్ష మేరకే తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తాటిపర్తి శోభారాణి, ప్రభాకర్ రెడ్డి, మద్దెల విమల సుధీర్, మాజీ ఎం పి టి సి కృష్ణ హరి, మాజీ ఉప సర్పంచ్ జక్కుల మల్లేశం, గ్రామస్తులు మన్నే గంగ రాజం, బాలుసాని మల్లేశం, అనిల్, శ్రీను గౌడ్, అశోక్ గౌడు, నంగిసాగర్, దుర్గాప్రసాద్, రవి మద్దెల అశోక్, బాల్సాని అనిల్, దుర్గాప్రసాద్, ముంజ అశోక్ గౌడ్, బాలసాన్ని మల్లేశం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాహిత కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ ముందుండాలి

### ఉమ్మడి జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ వెంకటేశ్వరరావు




**ప్రజాపక్షం /రామగిరి :**పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ లైన్స్ క్లబ్ ప్రజాహిత కార్యక్రమాల్లో ముందుండాలి అని ఉమ్మడి కరీంనగర్ జిల్లా లైన్స్ క్లబ్ గవర్నర్ ఎన్ .వెంకటేశ్వరరావు అన్నారు. కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఆదర్శ నగర్ లోని సాన గార్డెన్ లో బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ ఉమ్మడి జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ ఎన్. వి. రావు చేతుల మీదుగా మండలంలోని నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్బంగా ఎన్. వి. రావు మాట్లాడుతూ కమాన్ పూర్ లయన్స్ క్లబ్ ఏర్పాటుయైన అనాతి కాలంలోనే సేవ కార్యక్రమాలు చేపట్టడంలో ముందంజలో ఉందన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్ర దానం, శరీర దానం కార్యక్రమాలతో పాటు నిరుపేద కుటుంబాలకు ఆపదలో అండగా నిలుస్తుందన్నారు. ప్రస్తుతం నిరుపేద మహిళలకు స్వయం శక్తితో జీవించేందుకు కుట్టు మిషన్ లు పంపిణి చేసి వారి జీవనోపాదికి తోడ్పాటునందించడం హర్షనీయమన్నారు. ఇదే స్పూర్తితో ఇక ముందు కూడ సేవా కార్యక్రమాలు చేపడుతూ.. ఆదర్శంగా నిలువాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, లయన్స్ క్లబ్ సభ్యులు ఇనగంటి భాస్కర్ రావు, చెప్పాల సమ్మయ్య, గుమ్మడి అంజయ్య పటేల్, మచ్చగిరి రాము, అతీఫ్, వెంకటేష్, జబ్బార్ ఖాన్, బండ సాయి శంకర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/రామగిరి:**సింగరేణి నూతన సంవత్సర (2025) క్యాలెండర్ ను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు బుధవారం జీ.యం కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్యాలెండర్లను రామగుండం3 ఏరియా, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలోని వివిధ గనులు, విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు అందజేయబడునని తెలిపారు. సింగరేణి సంస్థలోని వివిధ గనులలో వినియోగిస్తున్న సాంకేతికత, అత్యాధునిక యంత్రాలు, సంస్థ ద్వారా చేపట్టిన వివిధ కార్యక్రమాలు, ఉద్యోగుల సంక్షేమం మొదలగు చిత్రాలతో ఈ క్యాలెండర్ రూపొందించడం జరిగిందని అన్నారు. ఉద్యోగులందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు,యం.రామ చంద్రారెడ్డి, బి.శ్రీనివాస్, ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖరబాబు, డిజియంలు కె.చంద్రశేఖర్, పి.రాజారెడ్డి, బి.వి.సత్య నారాయణ, డిప్యూటి ఎస్టేట్స్ మేనేజర్ కె.ఐలయ్య, ఇంఛార్జ్ పర్సనల్ విభాగాధిపతి గుర్రం శ్రీహరి, ఇతర విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పార్కింగ్‌ప్లేస్ లేక రోడ్డుకు ఇరుపైపులా పత్తి వాహనాలు..

### ప్రయాణికులకు ఇబ్బందులు..



**ప్రజాపక్షం/సారంగాపూర్:**సారంగాపూర్ మండలంలో నిర్మల్ నుండి స్వర్ణ మహారాష్ట్ర రహదారిని ఆనుకొని ఉ న్న సారంగాపూర్ జిన్నింగ్ మిల్ కు పార్కింగ్ ప్లేస్ లేకపోవడంతో రోడ్డుకు ఇరువైపులా ఉంచిన పత్తి వాహనా లు రహదారి వెంట ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.సరైన సదుపాయాలు క ల్పించి జిన్నింగ్ మిల్ నడపాలని ప్రయాణికులు ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారు.అంతేకాకుండా మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో తెలంగాణ రైతుల పేరిట మ హారాష్ట్ర పత్తిని విక్రయిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వందల క్వింటాళ్ల పత్తి మహారాష్ట్ర తెలంగాణ జిన్నింగ్ మిల్లులలో కొనుగోలుచేస్తేతెలంగాణరైతాంగం నష్టపోతున్నామని విచారణ వ్యక్తం చేస్తున్నా రు. ఇప్పటికైనాజిల్లాలోని పత్తి కొనుగోళ్ల విజిలెన్స్ అధికారులుపత్తి విక్రయాలపైదృష్టిసారించాలనిరైతులువేడుకుంటున్నా రు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి..

**ప్రజాపక్షం/బీర్‌పూర్:**జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ను బుధవారం రోజున డిఐఇవో బి.లక్ష్మి నారాయణ కళాశాలను సందర్శించారు. కళాశాలలోని వివిధ రికార్డులను పరిశీలించి అధ్యాపక బృందానికి తగిన సలహాలు, సూచనలు ఇస్తు విద్యార్థిని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని అధ్యాపక బృందానికి సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి. రామకృష్ణ , అధ్యాపక బృందం మహేష్,శ్యామ్, మోహన్, రవీంధర్, జానకి పాల్గొన్నారు.

# భోగ శివప్రసాద్‌కు నంది పురస్కారం

**ప్రజాపక్షం/ధర్మపురి:** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు భోగ శివప్రసాద్‌కు నంది పురస్కారం లభించింది. గానకోకిల కళానికేతన్ 32వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి చేతుల మీదుగా శివప్రసాద్ నంది పురస్కారం అందుకున్నారు. వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పలువురికి ఈ అవార్డు అందిస్తుండగా భోగ శివ ప్రసాద్ వ్యాఖ్యాతగా అనేక ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొని పేరు గడించారు. శివప్రసాద్ గతంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు, జాతీయ కళారత్న అవార్డులకు ఎంపికవ్వగా తాజాగా గానకోకిల నంది అవార్డు లభించింది. అవార్డు అందుకున్న శివప్రసాద్‌ను జిల్లా నలుమూలల నుండి పలువురు అభినందనలు తెలిపా రు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/మల్లాపూర్:**మల్లాపూర్ మండలంలోని వివిరావుపేట గల్ఫ్ సంఘం ఆధ్వర్యంలో రుపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ మేరకు గ్రామ కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ సంఘం నాయకులు కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

# మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సమావేశం

**ప్రజాపక్షం/సారంగాపూర్:** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ ఆవరణలో బుధవారం పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లు అత్యవసర సమావేశంలో ఎంపిడిఒ చౌడారపు గంగాధర్ మాట్లాడుతూ ఐదు నెలల యాక్షన్ ప్లాన్ పనులపై, లేబర్ మోటివేషన్, నర్సరీ బ్యాక్ ఫీలింగ్, ఇండివిజల్ వర్క్స్, పేమేంట్ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ శ్రీలత, ఈసి మహేందర్, టిఎలు పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు బియ్యం అందజేత



**ప్రజాపక్షం/రామగిరి :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పలు బాధిత కుటుంబాలకు సుందరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బోనాల వెంకటస్వామి పటేల్ ఆదేశాల మేరకు బియ్యాన్ని బుధవారం అందజేశారు. కమాన్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల అంబేద్కర్ కాలనీకి చెందిన ఈదునూరి కొమరమ్మ కుమారుడు సదానందం అలాగే కల్వల రాయమల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని నక్క శంకర్ ద్వారా సమాచారం తెలుసుకున్న సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి పటేల్ తమ సభ్యుల ద్వారా వారికి ఒక్కొక్కరికి 25 బియ్యం కిలోల చొప్పున సాయంగా అందజేశారు. ఆపదలో ఆదుకునే తమ సుందరం పౌండేషన్ లక్ష్యమని వెంకటస్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అరవింద్, కన్నూరి నగేష్, చెన్నోజు చంద్రశేఖర్, పీరయ్య, కుక్క ప్రసాద్‌పాల్గొన్నారు.

## మండల ప్రజా పరిషత్ సమావేశం

**ప్రజాపక్షం/సారంగపూర్:** జగిత్యాల జిల్లా సారంగూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ ఆవరణలో బుధవారం పంచాయితీ కార్యదర్శి , ఫీల్డ్ అసిస్టెంట్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఎంపీడివో చౌట్‌పల్లి గంగాధర్ మాట్లాడుతూ ఐదు నెలల యాక్షన్ ప్లాన్ పనులపైన , లేబర్ మోటివేషన్, నర్సరీ బ్యాక్ ఫీలింగ్, ఇండివిజల్ వర్క్స్, పేమెంట్ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీలత, ఈసీ మహేంధర్, టిఎలు, పంచాయితీ కార్యదర్శిలు , ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు

## లక్ష డప్పులు వెయ్యి గొంతుల సభ...

**ప్రజాపక్షం/బీర్‌పూర్:** మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతులసభనువిజయవంతం చేయాలని మండల శాఖ అధ్యక్షులు సుద్దాల తిరుపతి తెలిపారు. జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడుతూ ప్రతి ఒక్క కుల బంధువులు ఇంటికి ఒక డప్పు తీసుకుని మన హక్కులుమనంసాధించుటకు వర్గీకరణకు అందరు కదలి రావాలని పిలుపునిచ్చారు. జిల్లా నాయకులు ఎంఆర్‌పిఎస్ గ్రామశాఖ అధ్యక్షులు గోడిసెల మురళి, కుల భాందవులు పాల్గొన్నారు

## చైనా మాంజా అమ్మితే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణంలో గల అన్ని కిరాణా షాపులలో నిషేదిత మంజా దారంలను అమ్మకాలను ఆపడానికి అన్ని కిరాణా షాపుల్లో కోరుట్ల పోలీస్‌లు ఆకస్మీక తనిఖీలు చేశారు.

## ఆకస్మికంగా సందర్శన

**ప్రజాపక్షం /రామగిరి :** రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని బుధవారం పెద్దపెల్లి జెడ్పి సీఈవో నరేందర్ ఆకస్మికంగా సందర్శించారు. రామగిరి మండలం పరిథిలో జిల్లా పరిషత్ నిధులతో జరుగు తున్న పలు అభివృద్ధి పనులకు సంభందించి అడిగి తెలుసుకున్నారు.కార్యాలయ రికార్డ్స్ పరిశీలించి తగు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం వకీల్ పల్లెలోని ఉప్పర్లకేసారం ప్రభుత్వ పాఠశాలను ను సందర్శించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శైలజా రాణి,సూపరింటిడెంట్ ఉమేష్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం లోపిస్తే చర్యలు

**ప్రజాపక్షం/రామగిరి :** పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మంతిని డివిజన్ పంచాయతీ అధికారి కె.సతీష్ అన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలంలోని జూలపల్లి గ్రామ పంచాయతీ యందు ఆకస్మికంగా పర్యటించి జరుగుచున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. నిరంతరం ఇంటింటా చెత్త సేకరణ జరగాలని షెడ్‌లో సెగ్రిగేష ను ప్రక్రియ జరిగి వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని ప్లాస్టిక్ లేదా డ్రైవ్‌వేస్ట్‌ను అమ్మి అట్టి రొక్కమును గ్రామపంచాయతీ ఖాతా యందు జమ చేయాలని,ఇంటి పన్ను వసూలు ఈ నెల 15 తేదీ లోపు 100% పూర్తిచేసి గ్రామపంచాయతీ ఖాతాలో జమ చేయవలసినదిగాఆదేశించారు. వాటర్ ట్యాంకులను క్లీనింగ్ చేసి ప్రతి రోజూ క్లోరినేషన్ చేయాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. మండల పంచాయతీ అధికారి కె. భాస్కర్ ,పంచాయతీ కార్యదర్శి ఏ ,శంకర్ ఉన్నారు.

# సింగరేణికి స్పెషల్ క్యాంపెయిన్

**ప్రజాపక్షం/రామగిరి :** పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ ఎక్కువ సంఖ్యలో ప్రదేశాలను పరిశుభ్రం చేసినందుకు సింగరేణి కాలరీస్ కు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్పెషల్ క్యాంపెన్ 4.0 లో ఎక్కువ ప్రాంతాలను పరిశుభ్ర పరిచిన (మ్యాగ్జిమమ్ నెంబర్ ఆఫ్ సైట్స్ క్లీన్డ్ ) విభాగంలో అవార్డు వరించింది. ఢిల్లీలో బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చింతన్ శివిర్ లో భాగంగా మంగళవారం రాత్రి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ ఈ అవార్డును స్వీకరించారు.కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కోలిండియా, అనుబంధ సంస్థలు, నైవేలీ లిగ్నైట్ సంస్థల్లో గత ఏడాది అక్టోబరు 2నుంచి అక్టోబరు 31వ తేదీ వరకు స్పెషల్ క్యాంపెన్ 4.0 పేరిట స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇందులో సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో 157 చోట్ల పరిసరాలను పరిశుభ్రం చేయడాన్ని స్వీయ లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగింది. అయితే 216 ప్రదేశాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టడం విశేషం. ఈ నేపథ్యంలో ఎక్కువ సంఖ్యలో ప్రదేశాలను శుభ్ర పరచిన విభాగంలో ఈ పురస్కారం లభించింది. సింగరేణి చేపట్టిన పరిశుభ్రత కార్యక్రమానికి గుర్తింపు లభించడంపై సంస్థ సీఎండీఎన్.బలరామ్ మాట్లాడుతూ దేశ ఇంధన అవసరాలకు బొగ్గు ఎంత అవసరమో.. ఆరోగ్య భారతావనికి పరిశుభ్రత అంతే అవసరమన్నారు. సింగరేణి పరిశుభ్రతకు పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు.బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, బొగ్గు శాఖ అదనపు కార్యదర్శులు రూపేందర్ బ్రార్, విస్మితా తేజ్, సింగరేణి జీఎం బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుల సొంత అవసరాలకు ఉచితంగా ఇసుక

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకొని వెళ్లవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్థాయి సాండ్ కమిటి సమావేశం నిర్వహించి నూతన ఇసుక పాలసీ ఆమోదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్రాంతి తరువాత జనవరి 16 నుంచి జిల్లాలో సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్ ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకోవచ్చని అన్నారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో వినియోగించుకునేందుకు జిల్లా ప్రజలు సుల్తానాబాద్ లోని నీరుకుల్ల, గట్టెపల్లి, ముత్తారం లోని ముత్తారం, అడవి శ్రీరాంపూర్, మంథని లోని విలోచవరం, అంతర్గాం లోని గోలివాడ ఇసుక రీచ్ లలో ఎక్కడి నుంచైనా ట్రాక్టర్లలో ఇసుక తీసుకోవచ్చని అన్నారు. ఇసుక రీచ్ ల నుంచి ఉచితంగా తీసుకునే ఇసుక సొంత అవసరాలకు మాత్రమే వాడాలని, ఈ ఇసుకను మన జిల్లా పరిధిలో మాత్రమే వాడాలని, ఎక్కడా ఇసుక డంప్ లు సృష్టించడానికి వీలు లేదని, ఇసుక డంప్ చేసి ఇతర ప్రాంతాలకు తరలించాలని చూస్తే కఠిన చర్య లు తీసుకుంటామని అన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఇసుక తరలించాలని, సాయంత్రం 5 తరువాత ఇసుక తరలిస్తే సంబంధిత వాహనాలను సీజ్ చేసి మొదటి సారి 25 వేల జరిమానా, రెండవ సారి డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. ఇసుక తరలింపు కోసం వినియోగించే ట్రాక్టర్ ఓవర్ లోడ్ కావడానికి వీలు లేదని, డ్రైవర్ కు తప్పనిసరిగా లైసెన్సు ఉండాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడానికి వీలు లేదని , వాహనానికి తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు అన్ని వైపులా అంటించాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని 6 ఇసుక రీచ్ లకు సంబంధిత తహసిల్దార్లు ప్రత్యేకంగా సిబ్బంది కేటాయించి,ప్రతి రోజు తరలించే ఇసుక వాహన వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని అన్నారు.ప్రతి వారం ఇసుక తరలింపు వివరాలను కలెక్టర్ కు సంబంధిత తహసిల్దార్లు నివేదిక అందించాలని అన్నారు. జిల్లాలోని ఇసుక రీచ్ ల నుంచి తీసుకునే ఇసుక ప్రజలకు జిల్లా యంత్రాంగం నిర్ణయించిన ధర మించకుండా విక్రయించాలని అన్నారు. ట్రాక్టర్ ఇసుక పెద్దపల్లి పట్టణ ప్రాంతంలో 1400, సుల్తానాబాద్ లో 1000, జూలపల్లిలో 1700, ఓదెలలో 1150, శ్రీరాంపూర్‌లో 1100, పాలకుర్తిలో 2500, అంతర్గాంలో 1000, రామగుండంలో 2600, మంథనిలో 1500, ధర్మారంలో 2300, కమాన్ పూర్ 2200, రామగిరిలో 2200మాత్రమే విక్రయించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా ట్రాక్టర్ ఇసుక నిర్ణీత ధర కంటే అధికాంగా విక్రయిస్తే 08728 223318, 08728 223310 ఫోన్ నెంబర్ల ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు ఫిర్యాదు నమోదు చేస్తే ట్రాక్టర్ల సీజ్ చేయడం జరుగుతుందని, మొదటి సారి 25 వేలు, రెండవ సారి 50 వేల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన 6 ఇసుక రీచ్ ల నుంచి పెద్దపెల్లి జిల్లా రిజిస్టర్ ట్రాక్టర్లు మాత్రమే ఇసుక తీసుకొని వెళ్లాలని, లారీలు, టిప్పర్లు వంటి పెద్ద వాహనాలు, వినియోగించేందుకు వీలు లేదన్నారు.

## అధికారుల వేధింపులు తాళలేక నిండు ప్రాణం బలి

**ప్రజాపక్షం/సిర్పూర్ (టి) :** సిర్పూర్ (టి) మండలం శివపూర్ గ్రామానికి చెందిన కారం సంతోష్ అనే వ్యక్తి మంగళవారం సాయంత్రం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడి భార్య కారం జ్యోతి తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ జిల్లా కో ఆపరేటివ్ బ్యాంక్ అధికారుల వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడి భార్య జ్యోతి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా (సిర్పూర్ (టి) శాఖ) సిబ్బంది లోన్ డబ్బులు కట్టలేదని మంగళవారం మీ ఇంటికి తాళం వేసి నిన్ను జైలుకు పంపిస్తామని బెదిరింపులకు గురిచేశారని, మనస్తాపం చెంది పురుగుల మందు తాగి సంతోష్ ఆత్మహత్య చేసుకున్నట్లు ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు మేరకు బ్యాంకు మేనేజర్‌తో పాటు సిబ్బందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ కమలాకర్ తెలిపారు.

## గురుకులాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** జిల్లాలోని ప్రభుత్వ గురుకులాలలో ప్రవేశాల కొరకు విద్యార్థిని విద్యార్థుల నుండి ఆన్ లైన్ ద్వారా దరాఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025–26 విద్యా సంవత్సరంలో వివిధ ఆంగ్ల మాధ్యమ గురుకులాలలో ప్రవేశాల కొరకు ప్రభుత్వం ఫిబ్రవరి 23న ప్రవేశ పరీక్ష నిర్వహించనుందని, అభ్యర్థులు ఆన్‌లైన్‌లో సంబంధిత వెబ్‌సైట్ ద్వారా ఫిబ్రవరి 1వ తేదీలోగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## న్యాయ నిర్ణేతలుగా కోలేటివాసులు

**ప్రజాపక్షం/రెబ్బెన :** ఈనెల 10 నుండి 14 వరకు హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే 34వ సీనియర్ జాతీయ స్థాయి సెపక్తక్రా టోర్నమెంట్‌కు న్యాయ నిర్ణేతగా గోలేటి నుండి కుమ్మరి మల్లేష్ నేషనల్ టోర్నమెంట్ కమిటి మెంబర్‌గా సింగరేణి స్కూల్ పిఇటి భాస్కర్ ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర సెపక్తక్రా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదిలాబాద్ ఒలంపిక్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ నారాయణ రెడ్డి,సంయుక్త కార్యదర్శి పి శిరీష, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కె భాస్కర్, ఆర్ రామకృష్ణలు ఈ సందర్భంగా వారిని అభినందించారు.

## ఎస్‌సి వర్గీకరణ సాధనే లక్ష్యం

**ప్రజాపక్షం/పెద్దపల్లిటౌన్:**ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి మండల ఇంచార్జీ అంబాల నరేష్ నియానకమయ్యారు. ఈసందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా దండోరా ఉద్యమం కొనసాగిస్తామని తెలిపారు. ఎస్సీ, ఉప కులాలకు కొండత అండగా ఎమ్మార్పీఎస్ నిలుస్తుందని అన్నారు. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూంగా ధర్మాసనం ఇచ్చిన తీర్పు అనంతరం తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై నియమించిన ఏకసభ్య కమిషన్ తొందరగా ప్రభుత్వానికి నివేదికన అందజేసి ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అందులో జాప్యం జరగకుండా ముందుకు సాగాలని ఫిబ్రవరి 7న జరగనున్న లక్ష డప్పులు, వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బ్రాహ్మణ సంఘం భవనానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి పట్టణంలోని 13వ వార్డులో ఎస్.డి.ఎఫ్ నిధులు రూ. 10 లక్షల తో బ్రాహ్మణ సంఘం భవనానికి పండితులతో, స్థానిక నాయకులతో కలిసి చింతకుంట విజయరమణరావు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే విజయరమణ రావు కు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి వేద మంత్రాలతో ఆశీర్వదించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప, కౌన్సిలర్ పాగాల సోని శ్రీకాంత్, పట్టణ కౌన్సిలర్లు నూగిళ్ళ మల్లయ్య, భుతగడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, ధన్నాయక గదామోదర్ రావు, సల్వాజి తిరుమల్ రావు, దేవరకొండ రాజు, బ్రహ్మణులు, నాయకులు పాల్గొన్నారు.

## త్వరలో చిత్రలేఖనం పోటీలు

**ప్రజాపక్షం/రామగిరి:** రామగిరి మండలం సెంటినరీ కాలనీ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు ప్రోగ్రామ్ ఇన్చార్జి డాక్టర్ మేకల శరణ్య మారుతి యాదవ్, బహుమతి ప్రదాత మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, మరియు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు ములుమురి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అబ్బుకేశవరెడ్డి తెలిపారు. వివేకానందుని జయంతి సందర్భంగా నిర్వహించే ప్రపంచ యువజన దినోత్సవం అని పురస్కరించుకొని పిల్లల్లో పెద్దలపట్ల గౌరవాన్ని దేశభక్తిని పెంపొందించుటకు భవిష్యత్ వారు వేసే బాటలు సన్మార్గంలో నడవాలని ఉద్దేశంతో ఆన్లైన్ చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క పోటీలను ఐదు సంవత్సరాల నుండి 16 సంవత్సరాలు గల మీ పిల్లల చే స్వామి వివేకానందుని జీవిత చరిత్ర పై డ్రాయింగ్ వేయించి దాని ఫోటో తీసి ఫోటోతో పాటు తమ పూర్తి వివరాలు పేరు వయస్సు తరగతి పాఠశాల పేరు ఫోన్ నంబరు గ్రామము వివరాలను 9014255745 నంబర్కు వాట్స్‌అప్ చేయగలరు. ఈనెల 10వ తేదీన సాయంత్రం 6 గంటల వరకు లోపల అందజేయాలని గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.

## లస్మయ్య ఆశయ సాధనకు కృషి

**ప్రజాపక్షం/కోరుట్ల:** హమాలి కార్మికల సంఘ నేత లస్మయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సుతారి రాములు అన్నారు. హమాలీ కార్మిక సంఘ నేత లస్మయ్య మరణం హమాలీ సంఘానికి తీరాని లోటని వక్తలు తెలుపుతూ , లస్మయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ కోరుట్ల డివిజన్‌లో హమాలీ కార్మికులు ఎదుర్కోంటున్న సమస్యలను ఎర్రజెండా కమ్యూనిస్టు పార్టీకీ దృష్టికి తీసుకువచ్చి పేద కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లస్మయ్య కోరిన పిమ్మట వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాలని ఎన్నోసార్లు ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మిక సంఘం నాయకులు కళ్లెం సాయిలు , చిత్తారి రాము, శ్రీనివాస్, గంధం దశరథం, రాములు , శ్రీనివాస్, చిత్తారి శ్రీనివాస్ , కళ్లెం సాయిలు, గంధం దశరథం, గంధం గంగాధర్, కౌన్సిలర్ నూనె నారాయణ, నూనె రోశయ్య, ఈర్నాల ఇస్తారు, నూనె పోశెట్టి, నూనె రాములు తదితరులు పాల్గొన్నారు.



## వాటర్ ట్యాంక్‌కు మంజూరు వినతి..

**ప్రజాపక్షం/లక్ష్మ ణచందా:** మండల కేంద్రంలో నూతన వాటర్ ట్యాంక్ మంజూరు చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావుకు గ్రామస్తులు బుధవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన 90 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకు శిథిలావస్థకు చేరుకుందని తెలిపారు.నూతన వాటర్ ట్యాంకు మం జూరు చేయాలని విన్నవించారు.ఇందులో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్,మాజీ ఎంపిపినరేష్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు ఓ డ్నాల రాజేశ్వర్,నగేష్,ప్రతాప్ రెడ్డి గ్రామస్తు లు రజనీకాంత్,రవి,అజయ్,కిరణ్ కు మార్, రాజశేఖర్,సుమలత,రమేష్‌లున్నా రు.

## స్థంభానికి ఢీకొని యువకుడు మృతి..

**ప్రజాపక్షం/తంగళ్ళపల్లి:** మండల కేంద్రంలోని రాజప్రపుల్ల రెడ్డి ఫంక్షన్ హాల్ సమీపంలో మూలమలుపు వద్ద విద్యుత్ స్థంభానికి ఢీకొని వ్యక్తి మృతి చెందాడు.వివరాల్లోకి వెళి తే స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మం డెపల్లి గ్రామానికి చెందిన సురకాని మనితేజ మండెపల్లి నుండి తంగళ్ళపల్లి వైపు వెలుతుండగా తన ద్విచక్రవాహనం అదుపుత ప్పి పొ లంలో ఉన్న స్థంభానికి ఢీకొని తీవ్రగాయాలై మృత్యువుతోపోరాడిమరణించాడు.మృతునికి భార్యరాధిక, కుమారుడు రిశివర్ధన్ ఉన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అటవీ అనుమతులకై పరివేష్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** అటవీ అనుమతుల కొరకె ప రివేష్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.బుధవారం సాయంత్రం రెవెన్యూ ,అటవీ శాఖల అధికారులతో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పరివేష్ పోర్టల్ పై ఆమె సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,అటవీ ప్రాంతాలలో ఉన్న గ్రామాలలో బోర్లు వేయాలన్న ,రోడ్లు వేయాలన్న,వంతెన నిర్మాణాలు ఇతర అభివృద్ధి పనులు చేపట్టడానికి అటవీ శాఖ అనుమతులు తీసుకోవాలని అన్నారు.దీని కోసం పరివేష్ పోర్టల్ ద్వారా అనుమతుల కొరకు దరఖాస్తు చేయాలన్నారు.తదనంతరం రాష్ట్ర స్థాయిలో లేదా జాతీయ స్థాయిలో సమస్య పరిష్కరించబడుతుందని అన్నారు.దీనికోసం రెవెన్యూ,అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.పోడు పట్టాలు కలిగిన రైతులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్,ఆర్‌డిఒలు రత్నా కల్యాణి,కోమల్ రెడ్డి,జిల్లా అటవీ అధికారి నాగిని భాను,రెవెన్యూ,అటవీ శాఖ,ఎంపిడిఒలు,తదితరలు పాల్గొన్నారు.

## ఇది కదా నిర్మల్ చరిత్ర,సంస్కృతి...!!



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** నిర్మల్ చరిత్రలో చెరగని ముద్ర...ఇదేనా సంస్కృతి సంప్రదాయాలు చరిత్ర అంటే..! నిర్మల్ జిల్లా ప్రజలకు సందేశం ఏమి ఇవ్వాలనుకున్నారో. ..అసలు మన ఆనవాళ్ళు ఏంటీ...! బ్రేక్ డ్యాన్సులు,ఫోక్ సాంగ్స్ ఇది మన సంస్కృతిలో భాగమా...ఇతర రాష్ట్రాలలో ఉన్న సంస్కృతితో తెలంగాణ సంస్కృతిని చెరిపే విధంగా ఈ ఉత్సవాలు జరిగాయని చెప్పాలి.తెలుగు సంప్రదాయాలను భగ్నం చేసే విధంగా జిల్లా సంస్కృతి సంప్రదాయాలను గౌరవించకుండా...స్వతంత్ర యోధులను గౌరవించకుండా...కనీసం నిమ్మ నాయుడు పరిపాలించిన చరిత్రకు ఆనవాళ్ళైనా చూపించారా..! మహారాష్ట్రలో ఉన్న కల్చర్‌ని ఈ రాష్ట్రంలో ఎగ్జిబిషన్ రూపంలో చూపించాలా.దక్షిణ భారతదేశంలో ఉన్న పుణ్యక్షేత్రమైన బాసర సరస్వతి అమ్మవారి క్షేత్రము స్టాల్స్ అయినా ఏర్పాటు చేశారా..అవగాహన ఉండేలా వ్యవహరించారా అనేది ప్రజలలో విమర్శలు వ్యక్తం అవుతున్నాయిమన కళా సంస్కృతి కలిగిన ఎన్నో భిన్నత్వంలో ఏకత్వంగా వ్యవహరించే నిర్మల్ జిల్లా సంస్కృతి సంప్రదాయాలను గౌరవించకుండా వ్యవహరించుతున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.జిల్లాలో ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాల తో పాటు..వెయ్యి ఊడల మర్రి రాంజీ గోండు తోపాటు 1000 మంది ఆదివాసులను ఉరి తీయడం జరిగింది అదో చరిత్ర బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా,నిజం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రాణాలు వదిలిన ఆదివాసి నాయకుడు రాంజీగోండు చరిత్ర కనుమరుగు అయినట్లేనా..తెలంగాణలో అడెల్లి పోచమ్మ చరిత్ర ఇలా చెప్పుకుంటూ పోతే అనేక రకాలైన నిర్మల్ జిల్లాలో ఉన్నాయి.అలాంటి చరిత్ర ఎక్కడ కూడా చూపించకుండా ఎగ్జిబిషన్ లాగా నిర్వహించి నిర్మల్ ఉత్సవాలు చేసి చేతులు దులుపుకోవడం సమంజసమా అని పలువురు ప్రశ్నిస్తు,విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.

## అత్యంత క్లిష్టమైన గుండె ఆపరేషన్




**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** 16 సంవత్సరాల క్రితం జరిగిన ఓపెన్ హార్ట్, బైపాస్ సర్జరీ అయిన భీమ్‌గల్ మండలం బెజ్జోరాకు చెందిన 60 సంవత్సరాల వయస్సు గల గంగారాం అనే వ్యక్తి డిసెంబర్ 6న ఛాతి నొప్పి, దమ్ముతో మెడికవర్ హాస్పిటల్‌కు రావటం జరిగింది. ఎమర్జెన్సీలో డాక్టర్ రవికిరణ్ ఇనెట్వెన్షన్ కార్డియాలజిస్ట్ ఎంజియోగ్రామ్ చేసి 16 సంవత్సరాల క్రితం జరిగిన ఆపరేషన్ వద్ద మళ్లీ ఇబ్బంది వచ్చిందని నిర్ధారించి మళ్లీ అటువంటి ఆపరేషన్‌ను చేయాలని డాక్టర్ అవీన్ సనర్ కార్డియో తోరాసిక్ సర్జన్‌కు తెలిపారు. డాక్టర్ అవిన్ సనర్ పేషెంట్ బంధువులకు ఆపరేషన్ రిస్క్ తెలియజేసి అంగీకారంతో డిశ్చార్జ్ చేశామన్నారు. తర్వాత డాక్టర్ వను అనేస్తిషేయ మాట్లాడుతూ ఇలాంటి హైరిస్క్‌తో కూడిన ఆపరేషన్ జిల్లాలో మొట్టమొదటిసారి మెడికవర్ హాస్పిటల్‌లో జరిగింది. ఇది చాలా రిస్క్యతో కూడిన ఆపరేషన్ అన్నారు. సెంటర్ హెడ్ స్వామి మాట్లాడుతూ మెడికవర్ హాస్పిటల్స్ నిజామాబాద్‌లో నెలకు 15 20 ఓపెన్ హార్ట్ ఆపరేషన్ చేస్తున్నామన్నారు. సమావేశంలో డాక్టర్ యజ్ఞ డిఎంఎస్ మార్కెటింగ్ హెడ్ వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

## రూ.1.10 కోట్లతో సిమెంటు రోడ్లు

### జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో...



**ప్రజాపక్షం/నందిపేట్ :** ఆర్మూర్ నియోజకవర్గంలోని అయిదు మండలాల్లో జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకంలో 61 పనులకు 3 కోట్ల రూపాయలు మంజూరు అయినాయి. ఈ నిదులతో సిమెంటు రోడ్డు ఈ మార్చి నెలాఖరులోగా పనులు పూర్తిచేయాలి. లేకుంటే నిధులు తిరిగి వెనక్కి వెళ్లిపోతాయి. ఇందులో భాగంగా నందిపేట్, డొంకేశ్వర్ మండలంలోని ప్రతి గ్రామానికి సిమెంటు రోడ్లు కానున్నాయి. డొంకేశ్వర్ మండలంలో అన్నారం, చిన్నయానం, దత్తాపూర్, డొంకేశ్వర్, జిజి నడుకుడ, మారంపల్లి, నూత్‌పల్లి, నికాల్పూర్, సిర్పూర్, తొండాకూర్ గ్రామాలలో ఐదు లక్షలతో సిమెంటు రోడ్డు మంజూరు అయినాయి. నందిపేట్ మండలంలో నందిపేట్ అయిలాపూర్, బాద్గుణ, షాపూర్, సిద్దాపూర్, తల్వేద, ఉమ్మెడ, వన్నెల్ గ్రామాలకు అయిదు లక్షల రూపాయలు మంజూరు అయినాయి. ఈ పనులు మార్చిచివరి లోపు పూర్తిచేయాలని అధికారులు తెలిపారు. నిధులు సిద్దంగా ఉన్నాయని, గుత్తేదారులు ముందుకు రావాలని మండలాల ప్రత్యేక అధికారులు కోరుతున్నారు.

## ఆలయంలో చోరీ

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లిలో గల సేవాలాల్ మహారాజ్ ఆలయంలో మంగళవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తి ఆలయంలోకి చొరబడి చోరికి పాల్పడి తుల్జ భవాని అ మ్మవారి మెడలో నుంచి మూడు తులాల పుస్తెల తాడు, బిళ్లలు, అలాగే తులంన్నర వెండి, ఒక తల్వార్‌ను ఎత్తుకెళ్లాడు. ఈ చోరి ఘటన సిసి కెమెరాలో రికార్డు అయ్యింది. ఉదయం ఆలయంలో పూజలు నిర్వహించేందుకు వచ్చిన ఆలయ పూజారికి చో రి జరిగిన ఆనవాళ్లు కనబడటంతో గ్రామస్తులకు తె లిపారు. ఈ ఘటనపై ఆలయ కమిటీ సభ్యులు స ంతోష్, నరేందర్ లు ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఎస్ఐచోరిఘటనపైవివరాలుసేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజలకు మరింత చేరువలో పోలీసులు: ఎస్‌పి

**ప్రజాపక్షం/బైంసా :** నిర్మల్ జిల్లాలోని బైంసాఎస్‌పి ట్రాన్సి ట్ క్యాంప్ లో ఏర్పాటు చేసిన నిర్మల్ పోలీస్...మీపోలీస్ కార్యక్రమం జిల్లా ఎస్‌పి డా.జి.జానకి షర్మిల బైంసాఎ ఎస్ పి అవినాష్ కుమార్ తో పాటు సిఐ ఎస్‌ఐలతో కలసి పా ల్గొన్నారు. బైంసాలోని ఎస్‌పిక్యాంప్ కార్యాలయంలో జిల్లా ఎస్‌పిప్రజల ఫిర్యాదులు స్వీకరించారు. ఇందులో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని వా టిని చట్టప్రకా రం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు.బుధవారం బైంసా సబ్ డివిజన్ లోని వి విధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కరం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్.ఐ,సిఐ లకు వెంటనే ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి ఎస్‌పి జానకీ షర్మిల సూచనలు చేశారు.ప్రజలు నిర్భయ ంగా మూడో వ్యక్తి ప్ర మేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందం గా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని,వారి వారి స మస్యలు చట్ట ప్రకారం సమస్యలను ప రిష్కరించుకొనేలా ,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యే లా,శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగాపోలీస్ శా ఖ పని చేస్తుందనిఎస్‌పి అన్నారు. బైంసాలో నేరుగాఎస్‌పి ప్రజల వద్దనుండి ఫిర్యాదులు స్వీకరించి మనస్ఫూర్తిగా మాట్లాడటంవలనప్రజలుసగంసమ స్య తీరినట్లు భా విస్తూ హర్శించదగ్గ విషయమనిఅన్నారు.ఇప్పటివరకు ఏ పోలీస్ ఉన్నతాధికారి కూడా ప్రజల ను ండి నేరుగా తమ సమస్యలను తెలుసుకోలేదని ఎస్‌పికి కృ తజ్ఞతలు తెలియజేశారు.

## పలువురికి బిఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ మాజీ జెడ్‌పి చైర్మన్ పరామర్శ

**ప్రజాపక్షం/మామడ :** మామడ మండలంలోని న్యూలింగంపల్లిలో బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన పలువురు కుటుంబ సభ్యులను బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా ఇంచార్జ్ మాజీ జెడ్‌పి చైర్మన రామ్ కిషన్ రెడ్డి పరామర్శించారు.ఆయన వెంట పి.చంద్రశేఖర్ గౌడ్ కుబాల చిన్న రెడ్డి,మూగల రత్నయ్య తదితరులు ఉన్నారు.

## ప్రధానోపాధ్యాయుడిపై దాడి

### అత్యంత హేయమైన చర్య..టియుటిఎఫ్

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** నిర్మల్ రూరల్ మండలంలోని వెంగ్వాపేట్ ఉన్నత పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఉల్లెంగల గజ్జారాంపై ఒక ప్రభుత్వ ఉద్యోగి నాకిడి ఆదిత్య దాడికి పాల్పడడాన్ని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టియుటిఎఫ్) నిర్మల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోడిశెట్టి రవికాంత్,వహీద్ ఖాన్ తీవ్రంగా ఖండించారు.వీరు వృత్తి నిర్వహణలో ఉన్న ఉద్యోగి పై పాఠశాల లోకి వచ్చి దాడిచేయడం హేయమైన చర్య అని,ప్రభుత్వం దీన్ని తీవ్రంగా పరిగణించి దాడికి కారకులను శిక్షించాలని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రైలు ఢీ కొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/తలమడుగు:** తలమడుగు మండలం ఉండంకోసాయి రైల్వే స్టేషన్ మధ్యలో బుధవారం రైలు ఢీకొన్న ప్రమాదంలో 30 ఏళ్ల గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఆదిలాబాద్ రైల్వే ఇంచార్జి భోజన్న తెలిపారు.మృతుడి పై బ్లూ కలర్ కోర్ట్ తెలుపు రంగు గీతల షార్ట్ బూడిద రంగు ప్యాంట్ ఉన్నట్లు తెలిపారు.మృతదేహన్ని రిమ్స్ మార్చురికి తరలించామన్నారు.

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య..

**ప్రజాపక్షం/సారంగాపూర్:** సారంగాపూర్ మండలం స్వర్ణ గ్రామంలో మద్యానికి బానిసై వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐశ్రీకాంత్ తెలిపారు.గ్రామానికి చెందిన రాజుల సాయి అనే వ్యక్తి మంగళవారం అర్థరాత్రి పురుగుతల మందు తాగి ఇంటికి వచ్చాడు.గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నిర్మల్‌జిల్లాప్రభుత్వజనరల్‌ఆస్పత్రికితరలించారు.ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు.మృతుని భార్య ఫి ర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ పేర్కొన్నా రు.

## పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో ఎంపిడిఒ గంగాధర్, ఎంపిఒ అనిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామాలలో మంచినీటి మిషన్ భగీరథ తాగునీటి పైప్‌లైన్, ఉపాధిహామీ పథకం పనులు, ఇంటింటా ఇందిరమ్మ సర్వేను ఎలాంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలన్నారు. 2025 సంవత్సరంలో జరిగే పనులపై బుధవారం సమావేశంలో పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఎపిఒ శివకుమార్, పంచాయతీరాజ్‌ఎఇఇ సాయితేజ్, ఆర్‌డబ్లుఎస్ ఎఇ సుమలత తదితరులు పాల్గొన్నారు.

## పేదలను ఆదుకోవడానికే కళ్యాణలక్ష్మి..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ప్రభుత్వం పేదలను ఆదుకోవడానికి కళ్యాణలక్ష్మి ,షాదిముబారక్ చెక్కులను పంపిణి చేస్తున్నదని కాంగ్రెస్ నాయకులు అన్నారు.భుదవారం మార్కెట్ కమిటి చైర్మెన్ బేగం చేతుల మీదుగా అందించారు.బుధవారం రోజున లక్ష్మి మల్లారెడ్డి ఫంక్షన్ హాల్‌లో చెక్కులను పంపిణి చేశారు.కార్యక్రమం తహసీల్దార్ రాంచంద్రం అద్వర్యంలో నిర్వహించారు.ప్రజాసంక్షేమం కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.మండలంలోని అన్ని గ్రామల ప్రజలు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు కోటి నలభై లక్షల రూపాయల విలువ చేసే చెక్కులను వారికి అందించారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,స్థానిక ప్రతినిధులు ఉన్నారు.

## సిసిరోడ్డుకు శంకుస్థాపన

ప్రజాపక్షం/తంగళ్ళపల్లి:మండల కేంద్రం లోని బాబాజీ కాలని,వివేకనంద కాల నీలో ఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు కాగా ఎఎంసి చైర్మెన్ వెలుమల స్వరూప తిరుపతిరెడ్డి చేతుల మీదుగా భూమిపూజ చేసి ప్రారంభించారు.భధంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు టోని కలిసి మాట్లా డుతూ గ్రామల అభివృద్ధి కోసం ఎన్ఆర్ ఈజిఎస్ రెండుకోట్ల నిధులు కేటాయిం చడం జరిగిందన్నారు.నాణ్యతతో రోడ్లు నిర్మిస్తున్నామని పేర్కొన్నారు.రోడ్ల పను లకు నిధులకు సహకరించిన ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలి పారు,కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్,మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ నర్సింగం గౌడ్,డైరక్టర్ శైలజ,సీనియర్ నాయకులు శివప్రసాద్,సీఎచ్ ప్రశాంత్ ,రాపల్లి ఆనందం,పర్శరాములు,మార య్య,రాజు తదితరులున్నారు.

## ఓటు హక్కు ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలి...

ప్రజాపక్షం/నందిపేట్:ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎలాంటి ప్రలోబాలకు లొంగవద్దని, బుధ వారం విద్యార్థులు ప్రదర్శన, ర్యాలీ నిర్వ హించారు. నందిపేట్ మండల కేంద్రం లోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు పెద్ద ఎత్తున ప్ల కార్డులు ధరించి ర్యాలీనిర్వహిం చారు. స్థానిక బస్టాండ్ ముందు ఓటు ప్రాధాన్యతగురించి ప్రదర్శన నిర్వహిం చారు. ఓటు గురించి ప్రతి ఒక్కరు ఆలో చించాలని ప్రలోబాలకు లొంగవద్దని ప్రచారం చేశారు. కార్యక్రమంలో పాఠ శాల ప్రిన్సిపాల్ రాజేశ్వర్, పాఠశాల డైరె క్టర్లు బండి రామాగౌడ్, మాధురి, ఉపా ధ్యాయులు దివ్య,కిరణ్ పాల్గొన్నారు.

## విజేతలకు పతకాల ప్రదానం

ప్రజాపక్షం/మోర్తాడ్:మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ప్రాథమిక పాఠశాలలో బుధవారం రంగోత్సవ్ సెల బ్రేషన్ ముంబాయి వారు నిర్వహించిన కలరింగ్ కాంఫిటీషన్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బాలికల ఉన్నత పాఠశాల ఇన్ఛార్జి ప్రధానోపాధ్యాయులు అశోక్ పతకాలు ప్రధానం చేయడం జరి గింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠ శాల ప్రధానోపాధ్యాయులు బాలరాజు, ఉపాధ్యాయులు రవి, సాగర్, నరసింహ మూర్తి, రమణచారి, రాజ్ కుమార్, మనోజ్, ఆర్ట్స్ టీచర్ రాము, సిఆర్పిలు సాయిరాం, సురేష్, శిరీష పాల్గొన్నారు.

## వినయ్‌రెడ్డిని కలిసిన వ్యవసాయ సహకార సంఘం సభ్యులు

ప్రజాపక్షం/మాక్లూర్:బుధవారం ప్రాథ మిక వ్యవసాయ సహకార సంఘం మాక్లూర్ కార్యవర్గ సభ్యులు ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొద్దుటూరు విన య్‌రెడ్డిని కలిశారు. మాక్లూర్ సంఘాన్ని నాలుగు సంఘాలుగా విభజించటానికి వినతి పత్రం అందజేశారు. ఇందుకు గాను వినయ్‌రెడ్డి సానుకూలంగా స్పం దించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షు లు బుర్గొల్ల అశోక్, ఉపాధ్యక్షులు గుండా రంశేఖర్, సంఘ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## బ్రహ్మాణ్ గాప్ లిఫ్ట్ ఇరిగేషన్ ను పరిశీలించిన ఎమ్మెల్యే..



ప్రజాపక్షం/ముధోల్:మండ లంలోని బ్రాహ్మణ గాం గ్రామ లిఫ్ట్ ఇరిగేషన్ ను బుధవారం ఎమ్మెల్యే రామారావు పటేల్ పరి శీలించారు.గత పాలకుల నిర్ల క్ష్యంతో 6వేల ఎకరాలకు అందే నీరు వ్యర్థం అవుతోందన్నారు.ఇదే విషయాన్నీ ఎ మ్మెల్యే అసెంబ్లీలో ప్రస్తావించగా కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించి ప్రాజెక్ట్ తక్షణ నిర్మాణానికి 6 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని పేర్కొన్నా రు.6వేల ఎకరాలకు సాగునీరు అందించడం లక్ష్యంగా అ ప్పటి ప్రభుత్వం 80 కోట్ల రూపాయల నిధులు వెచ్చించి బ్ర హ్మాణ్ గావ్ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించినప్పటికీ, ప్రభు త్వ పాలకుల నిర్లక్ష్యంతో ఎత్తిపోతల లిఫ్టింగ్ పరికరాలు దొంగతనానికి గురవ్వడం రైతాంగానికి చుక్క నీరు అందలే దని వాపోయారు.ముద్దప్రాతిపదిన ఎత్తిపోతల పథకాలకు నిధులు మంజూరు చేస్తామని చెప్పడంతో అందులో భాగంగానే ఎమ్మెల్యే రైతులతో కలిసి ఎత్తిపోతల పథకం పనులను పరిశీ లించారు.లిఫ్ట్ ప్రాంతంలో ఎలక్ట్రానిక్ పరికరాలు, ప ంపింగ్ పనులకు సంబం ధించిన పరికరాలు దొంగతనానికి గుర య్యాయి.ఈ సందర్భంగా ఏమేం సౌకర్యాలు కావాలో రైతులు అధికారులను అడిగి తెలుసుకున్నారు.నిధుల మం జూరుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ ప్రాజెక్టు పూర్తయితే గన్నోరా,రవి,రవి తండా,బ్రహ్మాణ్‌గావ్,కిర్గల్ కె,కిర్గల్ బి,గ్రామాల్లో 6000 ఎకరాలకు సాగునీరు అందు తుందన్నారు.ఎమ్మెల్యే వెంట నాయకులు నర్సాగౌడ్,సుద ర్శన్,సతీష్ రెడ్డి,తాటివార్ రమేష్,మాజీ ఎంపిటిసిలు దేవో జీ భూమేష్,లక్ష్మి నారాయణ,కిష్టారెడ్డి, రాజు ,బాలా జీ, శేఖర్ సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## చికిత్స కోసం వచ్చిన రోగికి ఆస్పత్రిలో గాయాలు

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం 2డి ఇకో చికిత్స చేయించుకోవడం కోసం వచ్చిన వీక్లిమార్కెట్‌కు చెందిన సంతోష్ మేస్త్రి స్థానిక వైద్యులు అందు బాటులో లేకపోవటంతో క్యూలైన్‌లో నిలబడి చివరికి నిల్చుని ఉన్న చోటనే కుప్పకూలి పడటంతో తలకు గాయమైందని స్థానికులు తెలి పారు. పోలీసులు వెంటనే గమనించి అత్యవసర చికిత్స నిమిత్తం ఎమర్జెన్సీ రూమ్‌కు తరలించారు. ఇట్టి విషయమై రోగితో ఉన్న తన స్నేహితుడిని అడగగా వైద్యులు అందుబాటులో లేకపోవటంతో ఉదయం నుండి వరుసలో నిల్చోని తల తిరిగినట్లు కావటంతో పడ్డా డని ప్రస్తుతం రోగి తలకు కుట్లు వేసి వైద్యమందిస్తున్నారు. వైద్యులు సకాలంలో అందుబాటులో లేకపోవటంతో ఇలాంటి ఘటనలు పున రావృతమవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష

ప్రజాపక్షం/బోధన్:బోధన్ పట్టణంలో పట్టణ పో లీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహి స్తున్నారు. ఈ నిర్వహణలో భాగంగా మద్యం తాగి వాహనం నడిపిన ఒకరిపై కేసు నమోదు చేసి డ్ర ంక్ అండ్ డ్రైవ్ కేసులో న్యాయస్థానంలో హాజరు పర్చగా సెకండ్ క్లాస్ జ్యూడిషియల్ న్యాయమూర్తి శేష తల్పసాయి విచారణ అనంతరం నిందితుడికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు బోధన్ ప ట్ట ణ సిఐ వెంకట్ నారాయణ తెలిపారు. ఈ సందర్భ ంగా ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే వా రిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని బో ధన్ ప్రజలకు సూచించారు.

## మహా శివరాత్రి జాతర సమన్వయ సమావేశం



ప్రజా పక్షం /వేములవాడ : వేము లవాడ రాజన్న సన్నిధిలో ఫిబ్రవరి మాసంలో జరిగే మహా శివరాత్రి జాతర సమన్వయ సమావేశం బుధవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ ఆధుని శ్రీనివాస్ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు శ్రద్ధతో పనిచేయా లని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికా రులు సమన్వయంతో పని చేస్తే జాతర విజయవంతంగా జరపవచని, స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసే విధంగా అధికారులు పని చేయాలని సూచించారు. ఈ సమన్వయ సమావేశా నికి ఎస్పి అఖిల్ మహా జన్, అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్, ఆర్డిఒరాజేశ్వర్, ఎఎస్పి శేషాద్రిని రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఇఒ వినోద్ రెడ్డి, ఎ ఎమ్ సి చైర్మన్ రొండి రాజు, మున్సిపల్ చైర్మన్ మాధవి, మున్సిపల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బింగి మహేష్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మరియు అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## చేపూర్ గ్రామంలో వైకుంఠ ఏకాదశి

ప్రజాపక్షం / ఆర్మూర్ :మండలంలోని చేపూర్ గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి మందిరం వద్ద బుధవారం గ్రామాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో కోశాధికారి రిటైర్డ్ టీచర్, సాయిబాబా ఆలయ కమిటి మాజీ చైర్మన్ రుక్మాజీ మాట్లాడుతూ శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా గ్రామంలో గల హనుమాన్ మందిర గుట్టపైన ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి మందిరంలో శుక్రవారం 10వ తేదీన వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామిని ఉత్తర ద్వార దర్శనం అభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వ హిస్తున్నామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ ముఖ్య పురోహితుడు కిరణ్ జోషి పంతులు సమక్షంలో నిర్వహిస్తున్నామని అదేవిధంగా గుడివద్ద ముగ్గుల పోటీలు గ్రామ మహిళలచే నిర్వహించడం జరుగుతుందని అనం తరం బహుమతులు ప్రదానం చేయబడుతుందని ఆయన అన్నారు. సాయంత్రం హనుమాన్, శ్రీ వెంకటేశ్వర స్వామి మందిరం గుట్ట చుట్టు పల్లకి సేవ, గిరి ప్రదర్శన కార్య క్రమం నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమానికి గ్రామస్తులు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పాల్గొని విజ యవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ముక్కోటి ఏకాదశి ఈనెల10న వస్తుంది. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, మాజీ సొసైటి డైరెక్టర్ సారంగి శాంతికుమార్, గడ్డం చరణ్, కోమటి రంజిత్, పట్నం భాస్కర్, కమ్మరి రాజేందర్ గ్రామయువకులు తది తరులు పాల్గొన్నారు.

## బాలుర వసతి గృహ సందర్శన



ప్రజాపక్షం/తలమడుగు:మండల కేంద్రం లోని బాలుర వసతి గృహన్ని సందర్శించిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్,ఈ సందర్భంగా తలమడుగుబిసి హాస్టల్ విద్యార్థులతో మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థుల కోసం తీసుకొచ్చిన మెనూ అమలు అవుతుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు.అమలు అవుతుందని విద్యార్థులు చెప్పినప్పటికీ ఏ రోజు ఏమి పెట్టాలో తెలియని స్థితిలో విద్యార్థులు ఉన్న తీరు చూస్తే మెనూ అమలు తీరు అను మాన స్పదంగా వున్నదని ఆయన పేర్కొ న్నారు.అన్ని వసతి గృహాల్లో కచ్చితంగా కొత్త మెనూ అమలు అయ్యేలా అధికా రులు,ప్రజాప్రతినిధులు పర్యవేక్షణ చేయాలనీ అయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి లింగాల చిన్నాన్న,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అగ్గిమల్ల స్వామి పాల్గొన్నారు.

## మైనర్లకు బండి ఇస్తే తల్లిదండ్రులపై కేసు..



ప్రజాపక్షం/సోన్ :రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా బుధ వారం వెల్మల్ బొప్పారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థు లకు సిఐ నవీన్ కుమార్ ఎస్సై గోపి ఆధ్వర్యంలో అవగాహన సద స్సును ఏర్పాటు చేశారు.వీరు మాట్లాడుతూ రోడ్డు పై మైనర్లు బండి నడిపితే తల్లిదండ్రుల పైన కేసు నమోదు చేస్తామని అన్నారు.విద్యా ర్థుల్లో మంచి క్రమశిక్షణ ఉండాలని క్రమశిక్షణతో దేన్నైనా సాధించ వచ్చు అని చెడు స్నేహాలు,చెడు వ్యసనాలకు దూరంగా ఉండా లని,మాదకద్రవ్యాలు తీసుకోరాదని ఈ వ్యసనాల వల్ల బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని హెచ్చరించారు.పాఠశాలలోని తెలుగు ఉపాధ్యాయులు కొండూరి పోతన్న రచించిన నర శతకం గ్రంథాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు నాలం విద్యాసాగర్,ప్రత్యేక అధికారి రాజమల్లు,కార్యదర్శి భూపాల్ రెడ్డి,ఎస్ఎంసి చైర్మన్ గోదావరి,సరిత,విడిసి చైర్మన్ రొడ్డ రాజేశ్వర్,కోశాధికారి గజ్జల గంగాధర్,వెంకాయి గారి శ్రీనివాస్ రెడ్డి,వీడిసి మెంబర్స్,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలకు దరఖాస్తు

ప్రజాపక్షం/నిజాంసాగర్:రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్,బిసివెల్ఫేర్ గురుకుల విద్యాలయాల్లో 5వ త రగతి, 6,7,8,9 తరగతుల్లో ఖాళీ సీట్ల భర్తీకి ప్రవేశాల కొరకు ఉ మ్మడి ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు విద్యాలయ ఉన్నతాధికా రులు ప్రకటన జారీ చేశారు. దరఖాస్తు చేసుకునేందుకు ఫిబ్రవరి 1 న ప్రవేశ పరీక్ష, ఫిబ్రవరి 23న ఉదయం అన్ని జిల్లాల్లో ప్రవేశ ప రీక్ష నిర్వహిస్తారని, ఎంపిక చేసిన పరీక్ష కేంద్రాల్లో జరిగే ప్రవేశ ప రీక్ష కొరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించవలసి ఉం టుందన్నారు. 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశా న్ని సద్వినియోగం చేసుకోవాలని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల బిచ్కుంద అచ్చంపేట ప్రిన్సిపాల్ జె.జనార్ధన్ ఒక ప్రకటన ద్వారా కోరారు.

## రెవెన్యూ రికార్డుల నుండి ఇరిగేషన్ భూముల తొలగింపు

ప్రజాపక్షం/చందుర్తి :జిల్లా వ్యాప్తంగా భూ ఆక్రమణల విషయం లో ఉన్నత స్థాయి అధికారులు సీరియస్ గా ఉండడంతో మండలం లోని భూ ఆక్రమణల పై అధికారులు దృష్టి సారించారు.శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు లో మండల వ్యాప్తంగా 1609 ఎకరాల భూమి ముంపునకు గురి అవ్వగా 975 ఎకరాల భూమి ఇదివరకే రికార్డుల నుండి తొలగింపబడిందని మిగతా 634 ఎకరాల భూమిని రెవెన్యూ రికార్డుల నుండి తొలగించడానికి చర్యలు చేపట్టినట్లు ఇరిగేషన్ ఏ ఇ కార్తికేయ తెలిపారు.గత మూడు రోజులుగా 90 ఎకరాల భూమి రికార్డుల నుండి తొలగించామని మిగతా 544 ఎకరాల భూమిని మరో వారం రోజుల్లో రికార్డుల నుండి తొలగిస్తామన్నారు.ఈ నేప థ్యంలో అక్రమంగా భూ పట్టాలు పొందిన మండలానికి కొందరు స్వచ్ఛందంగా భూమిని ప్రభుత్వానికి అప్పజెప్పడానికి ముందుకు వస్తున్నట్లు సమాచారం.

## పార్టీ కార్యాలయంపై దాడిచేసిన దుండగులను శిక్షించాలి...



ప్రజాపక్షం /బాన్సువాడ: రాష్ట్ర బిజెపికార్యాలయ ంపై దాడిచేసిన కాం గ్రెస్ గుండాలను అరెస్టు చేసి తక్షణమే చట్టపరమైన చ ర్యలు తీసుకోవాలని బిజె పి పట్టణ అధ్యక్షులు తుప్తి ప్రసాద్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన గుండాలను కఠి నంగా శిక్షించాలని లేనిపక్షంలో బిజెపి పార్టీ ప్రతిదాడి చేయాల్సి ఉంటుందన్నారు. బిజెపి కార్యకర్తలు తిరగబడితే కాంగ్రెస్ నాయ కులు రోడ్లమీద తిరగరన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శంకర్‌గౌడ్, కార్యకర్తలు చిరంజీవి, అశ్విన్, శివ శంకర్, భూమేష్, ప్రసాద్ కార్యకర్తలు పాల్గొన్నారు.